1St Happy Work Anniversary. 1 Year

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health — Best for Readers

సంపుటి : 3 సంచిక : 61 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 04 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 61 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Wednesday 04 February 2026 PAGES : 8 PRICE : 3/-


## రాష్ట్రంలో స్త్రీలపై నేరాలు తగ్గుదల

### మహిళల భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో హోంమంత్రి అనిత




(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 03)

మహిళా, శిశు భద్రతా విభాగం లోగోను ఆవిష్కరిస్తున్న హోంమంత్రి అనిత, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, సీపీ రాజశేఖరబాబు తదితరులు. 'మహిళలను అందరూ గౌరవించాలి. ఈ సంస్కృతి మన ఇళ్ల నుంచే ప్రారంభం కావాలి. ప్రస్తుత సమాజంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. స్త్రీల భద్రత, రక్షణపైనే సమాజ భద్రత ఆధారపడి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో స్త్రీలపై నేరాలు 4.4 శాతం తగ్గాయి. మహిళా సాధికారతకు ▶మిగతా 2లో

# కృత్రిమ మేధ వినియోగించి.. పాలనలో సమర్థత పెంచాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 03)



ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేధ వినియోగించడం ద్వారా పాలనలో సమర్థత పెంచుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ప్రజలకు ఉత్తమ సేవలు.. పనితీరు మెరుగుపరచుకునేందుకు ఉన్నతాధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ రెస్పాన్స్‌పై క్యాంపు కార్యాలయంలో అధికారులతో సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'డ్రోన్‌లు, సీసీ టీవీ కెమెరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసి వినియోగించుకునేలా ఒక విధానాన్ని తీసుకురావాలి. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలి. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై తమిళనాడులోని శివకాశి వెళ్లి అధ్యయనం చేయాలి.రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్‌స్టేషన్లలో ప్రయాణికులకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి. పింఛన్ల పంపిణీలో లోటుపాట్లకు అవకాశం ఉండకూడదు. అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా.. అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి. ఒకే సమాచారం కోసం ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు' అని చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్లు అధికారులు సీఎంకు వివరించారు. వాట్సప్ సేవల సంఖ్యను 953కు పెంచినట్లు వారు తెలిపారు.

## పోలవరం పనుల్లో నాణ్యత ధ్రువీకరించి ముందుకు వెళ్లండి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 03)

'పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో డయాఫ్రం వాల్, గ్యాప్ 1 ప్రధాన డ్యాంలో పనుల తీరుపై అనుమానాలు నివృత్తి చేయాలి. ఈ ప్రాజెక్టు పనులు నాణ్యంగా జరుగుతున్నాయని స్పష్టం చేసి ఆ తర్వాత కొనసాగించాలి. కేంద్ర జలసంఘం, విదేశీ నిపుణుల బృందం ప్రస్తావించిన అంశాలకు సమాధానాలు చెప్పాలి' అని సెంటర్ ఫర్ లిబర్టీ ఛైర్మన్ ఏబీ వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు నల్లమోతు చక్రవర్తి డిమాండ్ చేశారు. 'గైడ్‌బండ్‌ను మూడేళ్లుగా ఎందుకు పట్టించుకోలేదు? అప్రోచ్ ఛానల్‌లో తవ్వాల్సిన మట్టి 38.5 లక్షల క్యూబిక్ మీటర్ల నుంచి 5 లక్షల క్యూబిక్ మీటర్లకు ఎలా తగ్గిపోయింది?' అని ప్రశ్నించారు. విజయవాడలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీరిద్దరూ మాట్లాడారు. వారు ప్రస్తావించిన అంశాలు ఇవీ..

డయాఫ్రం వాల్ భూమి పైకి కనిపిస్తున్న భాగంలో జాయింట్లు సరిగా లేవు. నాణ్యత సరిగా కనిపించడం లేదు. విదేశీ నిపుణుల బృందం కూడా ఈ అంశాలు ప్రస్తావించింది. పైకి డి వాల్ ఇలా ఉంటే నదీ గర్భంలో నిర్మించింది ఎలా ఉందన్న అనుమానాలు ఉన్నాయి. అల్ట్రాసోనిక్ సౌండ్ పరీక్షలు చేయాలని విదేశీ నిపుణులు చెప్పారు. ఆ పరీక్షలు చేశారా? ఏ ఫలితాలు వచ్చాయి? బావర్ కంపెనీ డి వాల్ సమయంలో బ్లీడింగు వస్తోందని పేర్కొంది. ఆయా నాణ్యత నియంత్రణ ఫలితాలు ప్రజల ముందుంచాలి.

గ్యాప్ 1 ప్రధాన డ్యాంను కేంద్ర జలసంఘం ఆకృతి ప్రకారం నిర్మించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఎందుకు నిర్మించారు? ఒక మీటరు ఎందుకు కుదించారు?

డయాఫ్రం వాల్ 1,400 మీటర్ల పొడవునా నిర్మించారు. భూగర్భంలో రాయి తగిలిన చోట నుంచి ▶మిగతా 2లో



## అమరావతి పనుల్లో ఆలస్యమేంటి?

### షాపూర్‌జీ పల్లోంజీ ప్రతినిధులపై మంత్రి నారాయణ ఆగ్రహం
### సీఎం చంద్రబాబుకు వివరణ ఇవ్వాలని ఆదేశం
### ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టీకరణ

గుత్తేదారులు, సీఆర్డీఏ ప్రతినిధులతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 03)

అమరావతి నిర్మాణ పనుల్లో జాప్యంపై గుత్తేదారు సంస్థ షాపూర్‌జీ పల్లోంజీ ప్రతినిధులపై పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్దేశిత ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. వైకాపా హయాంలో నిలిచిపోయిన పనులను కూటమి ప్రభుత్వం వేగంగా పూర్తి చేయాలని కృషి చేస్తుంటే.. పనుల్లో జాప్యం ఏంటని అసహనం ▶మిగతా 2లో

## ఒక్క రోజే రూ.7వేల కోట్లు: ఇరాన్‌తో యుద్ధానికి అమెరికా లెక్క ఇది..



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,మార్చి 03)

అమెరికా-ఇరాన్ మధ్య సుదీర్ఘకాలంగా ఉన్న శత్రుత్వం గతవారం నుంచి మరింత ముదిరింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై అగ్రరాజ్యం విరుచుకుపడటంతో పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు చెలరేగాయి. ఈ ఉద్రిక్తతలు నానాటికీ మరింత తీవ్రంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం నాలుగైదు వారాలు కొనసాగొచ్చు అని స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పిన సంగతి తెలిసిందే. అంటే సుదీర్ఘ కాల ఘర్షణలకు వాషింగ్టన్ సిద్ధమవుతోందా? అలాగైతే ఈ యుద్ధం వల్ల అమెరికాపై పడే భారమెంత?

ఒక్క రోజే రూ.7వేల కోట్ల వ్యయం..

'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేపట్టాయి. ఇప్పటివరకు వందల సంఖ్యలో లక్ష్యాలపై దాడులు చేశామని, టెహ్రాన్‌కు చెందిన 11 నౌకలను ధ్వంసం చేశామని యూఎస్ మిలిటరీ వెల్లడించింది. గగనతల, భూతల, సముద్ర దాడుల కోసం దాదాపు 20కి పైగా ఆయుధ వ్యవస్థలను అమెరికా వినియోగిస్తోంది. అయితే, ప్రస్తుతం దాడులు కొనసాగుతున్నందున.. ఈ ఘర్షణలకు అమెరికా వెచ్చించే ఖర్చెంతో ఇప్పుడే అంచనాకు రావడం కష్టమే. కానీ, 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మొదలైన ▶మిగతా 2లో

## వైకాపా హయాంలో తరిమేసిన కంపెనీలు తిరిగొస్తున్నాయి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 03)

వైకాపా హయాంలో రాష్ట్రం నుంచి తరిమేసిన కంపెనీలన్నీ నేడు సీఎం చంద్రబాబుపై నమ్మకంతో మళ్లీ తిరిగొస్తున్నాయని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. ప్రముఖ ఐటీ కంపెనీ ఐబీఎం.. విశాఖలో మళ్లీ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు రావడం శుభపరిణామమని చెప్పారు. రానున్న మూడేళ్లలో ఆ సంస్థ రూ.322 కోట్ల విలువైన ఐటీ ఉత్పత్తులను ఎగుమతి చేయనుందని మంత్రి అన్నారు. దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. నాడు కమీషన్ల కక్కుర్తితో జగన్ అండ్ కో రాష్ట్రంలోని పరిశ్రమలను తరిమేసి యువతను రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దేశ విదేశాలు తిరిగి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని చెప్పారు.



## అంగన్వాడీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది మంత్రి నిమ్మల




(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 03)

అంగన్వాడీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో పర్యటించిన ఆయన.. రూ.5.80 కోట్లతో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీల 9 డిమాండ్లను కూటమి ప్రభుత్వం ఇప్పటికే నెరవేర్చిందన్నారు. అంగన్వాడీలకు 2 సార్లు వేతనాలు పెంచిన ఘనత చంద్రబాబుదని పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వం రూ.1000 మాత్రమే పెంచి వారిని మోసం చేసిందని విమర్శించారు.

## ట్రాఫిక్ కెమెరాలు ట్రాక్ చేసి.. ఫోన్ నెట్‌వర్క్‌పై నిఘా పెట్టి ఇజ్రాయెల్ అటాక్ ప్లాన్



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,మార్చి 03)

అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ మృతి చెందడం సంచలనం సృష్టించింది. కొన్నేళ్లక్రితమే సుప్రీంలీడర్‌ను తమ టార్గెట్‌లో పెట్టుకొన్న ఇజ్రాయెల్.. ఆయన కదలికలను పసిగట్టేందుకు ఇరాన్ ట్రాఫిక్ కెమెరా నెట్‌వర్క్, మొబైల్ ఫోన్ సిస్టమ్స్‌ను హ్యాక్ చేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. రాజధాని నగరం టెహ్రాన్‌లోని అన్ని ట్రాఫిక్ కెమెరాలు ఏళ్లపాటు హ్యాకింగ్‌కు గురయ్యాయని ఇజ్రాయెల్ నిఘా విభాగంలో పనిచేసిన అధికారులు వెల్లడించారు. ఆ ఫుటేజీని ఎప్పటికప్పుడు ఎన్‌క్రిప్ట్ చేసి, స్వదేశానికి తెప్పించుకున్నట్లు పేర్కొన్నారు.

**సుప్రీం లీడర్ ప్రతి కదలికను ట్రాక్ చేసి..** టెహ్రాన్‌లో సుప్రీంలీడర్ కాంపౌండ్‌లో రోజూవారీ కార్యకలాపాలు, ఆయన భద్రతా సిబ్బంది వాహనాల పార్కింగ్ గురించి ఎప్పటికప్పుడు నెతన్యాహు ప్రభుత్వం పర్యవేక్షించేదని మీడియా కథనాలు పేర్కొన్నాయి. "ఖమేనీ ఎక్కడ ఉంటారు..? ఎవరిని కలుస్తున్నారు..? ఇతరులతో ఎలా కమ్యూనికేట్ అవుతారు..? తన ప్రాణానికి ఏదైనా హాని ఉంటే ఎక్కడికి వెళ్తారు..?" ఇలా ప్రతి విషయాన్ని యూఎస్, ఇజ్రాయెల్ నిఘా వర్గాలు సునిశితంగా అధ్యయనం చేశాయని వెల్లడించాయి. ఆయనతో సమావేశమయ్యే రాజకీయ, మిలిటరీ ఉన్నతాధికారుల్ని కూడా ట్రాక్ చేసినట్లు తెలుస్తోంది."మాకు జెరూసలెం గురించి ఎంత తెలుసో.. ▶మిగతా 2లో

# రాష్ట్రంలో స్త్రీలపై నేరాలు తగ్గుదల

సీఎం చంద్రబాబు చాలా కృషి చేస్తున్నారు. ఏదైనా సమస్య వస్తే.. వాటిని నేర్పుగా పరిష్కరించుకునే సామర్థ్యాలను ఆడపిల్లలకు తల్లిదండ్రులు అలవర్చాలి. అదే వారికి ఇచ్చే పెద్ద ఆస్తి' అని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడలో ఏపీ పోలీసు ఆధ్వర్యంలో నిర్వహించిన 'మహిళల భద్రతా వారోత్సవాలు' కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

'రాష్ట్రంలో పోక్సో, లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులు జైలు నుంచి బయటకు వచ్చినా వారిపై నిఘా కొనసాగుతుంది. తిరిగి వచ్చిన తర్వాత బాధితులను బెదిరిస్తే సెక్సువల్ అఫెండర్ షీట్లు తెరుస్తాం' అని అనిత హెచ్చరించారు. మహిళా సాధికారత, భద్రత విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీ పోలీసుకు సంబంధించిన మహిళా, శిశు భద్రతా విభాగం లోగోను, పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లాలో 'డ్రగ్స్‌పై దండయాత్ర' కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించిన మహిళా పోలీసులు కడలి రేవతి, హైమావతి, శైలజ, ఉషారాణిని హోంమంత్రి అనిత సన్మానించారు.

# అమరావతి పనుల్లో ఆలస్యమేంటి?

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 03)**

వ్యక్తం చేశారు. నాణ్యతతో పాటు ప్రణాళిక ప్రకారం పనులు చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం ఉదయం అమరావతిలో మంత్రి నారాయణ పర్యటించారు. నేలపాడు సమీపంలో నిర్మాణంలో ఉన్న గెజిటెడ్ అధికారుల టైప్ 1, 2తో పాటు గ్రూప్ డీ ఉద్యోగుల కోసం నిర్మిస్తున్న భవన సముదాయాలను పరిశీలించారు. ఈ పనుల్లో జాప్యంపై షాపూర్‌జీ పల్లోంజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులను వెంటనే పంపించి వేయాలని అధికారులను ఆదేశించారు. పనుల ఆలస్యంపై షాపూర్‌జీ పల్లోంజీ ప్రతినిధులతో పాటు మేనేజ్‌మెంట్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.

### వైకాపా ప్రభుత్వ నిర్వాకంతో ఇబ్బందులు

'వైకాపా ప్రభుత్వం అమరావతి నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేసింది. ఐదేళ్ల పాలనలో గుత్తేదారుల టెండర్లు రద్దు చేయకపోగా నిర్మాణ సామగ్రిని కూడా తీసుకువెళ్లనివ్వలేదు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయి. నిర్మాణ పనులన్నింటినీ టెండర్ల కాలపరిమితి ప్రకారం పూర్తి చేస్తాం. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు కూడా వేగంగా జరుగుతున్నాయి. రాజధానిలో ఉద్యోగుల కోసం మొత్తం 4,026 గృహాలను నిర్మిస్తున్నాం. ప్రస్తుతం భవనాల లోపల ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్ పనులు చివరి దశకు వచ్చాయి. ట్రంక్ రోడ్లు, ఎల్‌పీఎస్ లేఅవుట్లలో రహదారుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. వర్షాకాలం నాటికి అండర్‌గ్రౌండ్ విధానంలో నిర్మించాల్సిన పనులు పూర్తి చేస్తాం. మూడేళ్లలో రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేస్తాం' అని పేర్కొన్నారు.

### వైకాపా ప్రభుత్వంలో నా స్థలం కూడా పోయింది

వైకాపా ప్రభుత్వం తనపైనా కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని మంత్రి నారాయణ

## మొదటి పేజీ తరువాయి

చెప్పారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్‌లో తన స్థలం కూడా కోల్పోయానన్నారు. 2001లో విజయవాడ సమీపంలోని ఈడుపుగల్లులో తాను కొనుక్కున్న 60 సెంట్ల స్థలం ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్‌లో ఉందని తెలిపారు. వైకాపా నాయకులు నిరాధారమైన ఆరోపణలతో ఎలైన్‌మెంట్‌లో అక్రమాలు జరిగాయంటూ తనపై కేసులు పెట్టారన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి హైకోర్టులో కేసు ఉన్నందున ఆ అంశం గురించి ఎక్కువగా స్పందించనని తెలిపారు.

# పోలవరం పనుల్లో నాణ్యత ధ్రువీకరించి ముందుకు వెళ్లండి

నిర్మించుకుంటూ రావాలి. భూమిపైన ఎంత అవసరమో అంతకు మించి నిర్మిస్తారు. ఆనక పైన ఉన్న అనవసరపు భాగాన్ని తొలగిస్తారు. ఇలా తొలగించే క్రమంలో ०19 మీటర్ల వరకు డి వాల్ ఉంచి ఆ పైన కోత విధించాల్సి ఉంది. 400 మీటర్ల పొడవునా ०18.5 మీటర్ల వరకు ఎందుకు కోత పెట్టారు. నిర్దేశించిన దాని కన్నా అరమీటరు మేర ఎందుకు తొలగించారు?

రాష్ట్రంలో జలవనరులశాఖ చెప్పినట్లు మేఘా కంపెనీ (పోలవరం గుత్తేదారు) వింటోందా? ఆ కంపెనీ చెప్పినట్లు జలవనరులశాఖ వింటోందా? గుత్తేదారు నియంత్రణలో లేని విధంగా స్వతంత్ర సంస్థను మానిటరింగ్ కన్సల్టెన్సీగా నియమించాలి.

పోలవరంలో 2023లో గైడ్‌బండ్ ధ్వంసమైంది. సంబంధిత బాధ్యులపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు. మూడేళ్లుగా కొత్త గైడ్‌బండ్ ఎందుకు నిర్మించలేదు? వచ్చే వరదలకు ఈ గైడ్‌బండ్ తెగి మళ్లీ కొత్త డి వాల్‌పై నీళ్లు ప్రవహిస్తే ఇబ్బందులు రావా?

స్పిల్ వేకు నీళ్లు తీసుకువెళ్లే అప్రోచ్ ఛానల్‌లో ఇంకా మట్టి తవ్వాల్సి ఉంది. గతంలో 38.55 లక్షల క్యూబిక్ మీటర్లు ఇంకా పెండింగులో ఉందని రికార్డులు పేర్కొంటున్నాయి. ఇప్పుడు 5 లక్షల క్యూబిక్ మీటర్లే అంటున్నారు. మట్టి పరిమాణం ఎందుకు తగ్గింది? స్వతంత్ర అంతర్జాతీయ రివ్యూ ప్యానెల్‌ను నియమించాలి.

# ఒక్క రోజే రూ.7వేల కోట్లు: ఇరాన్‌తో యుద్ధానికి అమెరికా లెక్క ఇది..

తర్వాత తొలి 24 గంటల్లో అగ్రరాజ్యం దాదాపు 779 మిలియన్ డాలర్లను (భారత కరెన్సీలో దాదాపు రూ.7వేల కోట్లు) ఖర్చు చేసినట్లు అంచనాలు వెలువడుతున్నాయి.

ఇదికాకుండా.. దాడులకు ముందే పలు యుద్ధ విమానాలు, నౌకలు, సైనిక బలగాలను అమెరికా పశ్చిమాసియాలో మోహరించింది. ఇందుకోసం అదనంగా మరో 630 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.5,700 కోట్లకు పైమాటే) వెచ్చించి ఉండొచ్చని రక్షణరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. సెంటర్ ఫర్ న్యూ అమెరికన్ సెక్యూరిటీ గణాంకాల ప్రకారం.. యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి యుద్ధ విమాన వాహకనౌకను నిర్వహించాలంటే రోజుకు 6.5 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.59 కోట్లు) చొప్పున ఖర్చవుతుందట.

### ఆయుధాలనూ కోల్పోతూ..

ఇవిగాక, యుద్ధంలో ధ్వంసమైన ఆయుధ పరికరాల నష్టం అదనపు భారమే. ఈ ఘర్షణల సమయంలో కువైట్‌లో అమెరికాకు చెందిన మూడు యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఫ్రెండ్లీ ఫైర్ (పొరపాటుగా జరిపిన కాల్పుల్లో)లో భాగంగానే అవి కూలినట్లు అగ్రరాజ్యం చెబుతున్నా.. ఆర్థిక స్థిరత్వం, సాంకేతికతపరంగా ఇది ఆందోళనకర అంశమే. "ఖర్చు పరంగా చూస్తే అమెరికాకు పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే అగ్రరాజ్య రక్షణ బడ్జెట్ ప్రస్తుతం ట్రిలియన్ డాలర్ల పైనే ఉంది. ఇప్పుడు దానిని 1.5 ట్రిలియన్ డాలర్ల వరకూ పెంచే అవకాశం ఉంది. కానీ, సమస్య ఏంటంటే ఘర్షణల్లో అమెరికా ఆయుధాలను కోల్పోవడమే. ఉద్రిక్తతలు నిరవధికంగా కొనసాగితే క్షిపణులను అడ్డుకునే వ్యవస్థలు పనిచేయడం కష్టం. ప్రస్తుతం అమెరికా-ఇజ్రాయెల్ (ఖూ-×ంతీుఖవశ్రీ) దళాల వద్ద ఈ వ్యవస్థలు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. అగ్రరాజ్యం కొన్నింటిని ఉక్రెయిన్‌కు పంపించింది. మరికొన్ని ఆసియా, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మోహరించాయి. అందువల్ల ఆయుధ వ్యవస్థలను నష్టపోవడం ఆందోళనకరమే" అని అమెరికా మేధో సంస్థ స్టిమ్సన్ సెంటర్‌లో పనిచేసే సీనియర్ నిపుణులు క్రిస్టోఫర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

### ఆర్థికభారం భారీగానే..

కాగా.. 2023 అక్టోబరు 7న జరిగిన హమాస్ దాడి తర్వాత నుంచి ఇజ్రాయెల్‌కు అమెరికా 21.7 బిలియన్ డాలర్ల విలువైన సైనిక సాయాన్ని అందించినట్లు బ్రౌన్ యూనివర్సిటీ అధ్యయనం వెల్లడించింది. ఇది కాకుండా.. యెమెన్, ఇరాన్, పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా సాగిస్తోన్న ఆపరేషన్ల కోసం భారీగా ఖర్చు చేస్తోంది. ఇవన్నీ కలిపి చూస్తే.. రెండేళ్లకు పైగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అమెరికాకు ఇప్పటివరకు అయిన ఖర్చు 31.35 బిలియన్ డాలర్ల నుంచి 33.77 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.3.1 లక్షల కోట్ల)కు పైమాటే. ఇప్పుడు ఇరాన్ ఘర్షణలు మరింతకాలం కొనసాగితే.. ఈ ఆర్థిక భారం మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# ట్రాఫిక్ కెమెరాలు ట్రాక్ చేసి.. ఫోన్ నెట్‌వర్క్‌పై నిఘా పెట్టి: ఇజ్రాయెల్ అటాక్ ప్లాన్


టెహ్రాన్ గురించి కూడా అంతే బాగా తెలుసు" అని ఆ వర్గాలు పేర్కొనడం గమనార్హం. ఎప్పటికప్పుడు సేకరించిన సమాచారాన్ని ఒక క్రమంలోకి తీసుకువచ్చేందుకు ఇజ్రాయెల్ ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించిందట. ఇక, ఈ ఫిబ్రవరి 28న కూడా అత్యంత కచ్చితత్వంతో ఖమేనీని టార్గెట్ చేయడానికి ఈ డేటానే ఉపయోగపడింది. ఇరాన్‌లో ప్రతి శుక్రవారం ప్రభుత్వ సెలవుదినం. ఖమేనీ ప్రతీ వారం ప్రారంభం రోజున (శనివారం) తన అధికారిక నివాసంలో కీలక ప్రభుత్వ పెద్దలు, సైనిక ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించేవారు. టెహ్రాన్ నగర నడిబొడ్డులోని ఒక ప్రభుత్వ ప్రాంగణంలో ఇరాన్ అత్యున్నత స్థాయి అధికారుల సమావేశం ఉంటుందని ఇజ్రాయెల్ తెలుసుకొని దాడి చేసింది. ఈ వ్యవహారంలో అమెరికా నిఘా సంస్థ సీఐఏ ఇచ్చిన సమాచారం కూడా కీలకమైంది.

### ఏకకాలంలో సైబర్ దాడులు కూడా..

ఇదిలాఉంటే.. శనివారం ఇజ్రాయెల్-యూఎస్ఏ చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌లో ఇరాన్‌పై సైబర్ దాడులు కూడా జరిగాయని జెరూసలెం పోస్ట్ వెల్లడించింది. అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాలతో పాటు సెక్యూరిటీ కమ్యూనికేషన్ సిస్టమ్స్, అధికారిక మీడియా సంస్థల సైట్లు హ్యాక్ అయ్యాయి. దాంతో ఇంటర్నెట్ కనెక్టివిటీ పడిపోయిందని ఆ మీడియా కథనం పేర్కొంది. ఇరాన్ ప్రతిదాడుల సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకే ఈ సైబర్ అటాక్ చేసినట్లు తెలుస్తోంది.

# ఇరాన్‌పై అమెరికా 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'... ఫ్యాక్ట్ షీట్ విడుదల

**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,మార్చి 03)**



ఇరాన్‌పై అమెరికా భారీ సైనిక చర్యకు దిగింది. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో భాగంగా తొలి 72 గంటల్లోనే 1,700కు పైగా లక్ష్యాలను ఛేదించినట్లు ప్రకటించింది. బాంబర్లు, ఫైటర్ జెట్లు, క్షిపణి వ్యవస్థలతో ఇరాన్‌లోని కీలక ప్రాంతాలపై విరుచుకుపడుతోంది. ఈ యుద్ధంలో అమెరికాదే గెలుపని, ఉగ్రవాద ఇరాన్ పాలన ఓడిపోతుందని వైట్‌హౌస్ ధీమా వ్యక్తం చేసింది. ఈ మేరకు పెంటగాన్ ఒక ఫ్యాక్ట్ షీట్‌లో వెల్లడించింది


పెంటగాన్ విడుదల చేసిన ఫ్యాక్ట్ షీట్ ప్రకారం, ఫిబ్రవరి 28న తెల్లవారుజామున 1:15 గంటలకు 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మొదలైంది. అమెరికా అధ్యక్షుడి ఆదేశాల మేరకు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఈ దాడులను ప్రారంభించింది. ఇరాన్ క్షిపణులను ధ్వంసం చేయడం, వారి నౌకాదళాన్ని నిర్వీర్యం చేయడం, ఉగ్రవాద అనుబంధ సంస్థలను నిలువరించడం, ఇరాన్ అణ్వాయుధాన్ని పొందకుండా చూడటం వంటి నాలుగు లక్ష్యాలను వైట్‌హౌస్ నిర్దేశించింది. ఇరాన్ తన మొబైల్ లాంచర్లతో విచక్షణారహితంగా క్షిపణులను ప్రయోగిస్తోందని, ఆ ముప్పులను ఎలాంటి సంకోచం లేకుండా తొలగిస్తున్నామని సెంట్‌కామ్ స్పష్టం చేసింది.

ఈ ఆపరేషన్ కోసం అమెరికా భారీస్థాయిలో సైనిక సంపత్తిని మోహరించింది. బీ-1, బీ-2, దీ-52 బాంబర్లు, ఎఫ్-15, ఎఫ్-16, ఎఫ్-18, ఎఫ్-22, ఎఫ్-35 ఫైటర్ జెట్లతో పాటు ఏ-10 అటాక్ జెట్లను రంగంలోకి దించింది. వీటితో పాటు పేట్రియాట్, థాడ్ వంటి క్షిపణి నిరోధక వ్యవస్థలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఎం-142 హై మొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్స్, అణుశక్తితో నడిచే విమాన వాహక నౌకలు, గైడెడ్-మిస్సైల్ డిస్ట్రాయర్లను కూడా ఉపయోగిస్తున్నట్లు పెంటగాన్ తెలిపింది. ఈ దాడుల్లో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, ఐఆర్‌జీసీ జాయింట్ హెడ్‌క్వార్టర్స్, బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ కేంద్రాలు, ఇరాన్ నౌకాదళానికి చెందిన నౌకలు, జలాంతర్గాములు, సైనిక కమ్యూనికేషన్ వ్యవస్థలు వంటి కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించారు.

ఈ సైనిక చర్య కొనసాగుతుండగానే, అమెరికాలోని సొంత పార్టీ డెమొక్రాటిక్ సభ్యుల నుంచి ప్రభుత్వానికి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ ఆపరేషన్‌పై స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరుతూ మార్చి 2న కొందరు చట్టసభ సభ్యులు జాతీయ భద్రతా అధికారులకు లేఖ రాశారు. ఈ ఘర్షణలో ఇప్పటికే కొందరు అమెరికన్ సైనికులు ప్రాణాలు కోల్పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ లక్ష్యాలు, చట్టపరమైన ప్రాతిపదిక, వ్యూహంపై కాంగ్రెస్‌కు, అమెరికా ప్రజలకు వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 1979 నుంచి అమెరికా, ఇరాన్ మధ్య శత్రుత్వం కొనసాగుతోంది. ఇరాన్ అణు కార్యక్రమం, బాలిస్టిక్ క్షిపణి అభివృద్ధి, ప్రాంతీయ సాయుధ గ్రూపులకు మద్దతు

# హోర్ముజ్ జలసంధి వద్ద నిలిచిపోయిన 37 భారత నౌకలు

**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,మార్చి 03)**



పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో భారతదేశం జెండాలు ఉన్న 37 నౌకలు హోర్ముజ్ జలసంధి తదితర ప్రాంతాల్లో నిలిచిపోయాయి. అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం కారణంగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో 1,109 మంది నావికులతో కూడిన సుమారు 37 భారత జెండా కలిగిన నౌకలు పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్, సమీప ప్రాంతాల్లో నిలిచిపోయాయి.ఇందులో కొన్ని నౌకలు భారత ఓడరేవులకు ముడి చమురు, ఎల్‌ఎన్‌జీతో వస్తుండగా, మరికొన్ని గల్ఫ్ దేశాల నుంచి పెట్రోలియం ఉత్పత్తులు తీసుకురావడానికి వెళుతున్నవి ఉన్నాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఆయా కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ అక్కడి పరిణామాలను నిశితంగా పరిశీలిస్తోందని తెలిపారు.పశ్చిమాసియాలో కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తతల కారణంగా విదేశీ జెండాలు కలిగిన నౌకల్లోని ముగ్గురు భారతీయ నావికుల మృతి చెందగా, ఒకరు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మన నావికులు, మన నౌకల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేసింది.షిప్పింగ్ కంపెనీస్ అండ్ రిక్రూట్మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్సీస్ (ఆర్పీఎస్ఎల్ఎస్) నావికులకు కీలక సూచనలు జారీ చేసింది. యుద్ధం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, బంధువులతో క్రమం తప్పకుండా కమ్యూనికేట్ కావాలని సూచించింది. నావికుల కోసం హెల్ప్ లైన్ నెంబర్లను కూడా యాక్టివేట్ చేసింది.


# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 03)**

మండలంలో పండించిన కందులను కొనుగోలు చేసుకునేందుకు కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి ఛైర్మన్ రమా శ్రీనివాస్ మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పామూరు మండల వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో పామూరు మండలంలో రైతులు పండించిన కందులను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలతో కొనుగోలు చేయాలనే ప్రభుత్వ నిర్ణయంతో వగ్గంపల్లి దగ్గర ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు, పిఏసిఎస్ ఛైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, వగ్గంపల్లి సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, రైతులు పాల్గొన్నారు.




ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
25.01.26 ఆదివారం


## నేటికీ అందని రేషన్ బియ్యం

మార్కాపురం, పెద్దారవీడు, దోర్నాల, తర్లుపాడు మండలాల్లో
కొరత ఏర్పడిన రేషన్ బియ్యం
ఒకటి నుంచి 15వ తేదీ లోపు అందించాల్సిన రేషన్ బియ్యం
3వ తేదీ వచ్చిన పేదలకు అందని బియ్యం
మార్కాపురం ఎంఎల్ఎస్ పాయింట్ నుండి 80 పైగా రేషన్ షాపులకు బియ్యం సరఫరా చేయని అధికారులు
రేషన్ బియ్యం సకాలంలో సక్రమంగా అందక పేదలు తీవ్ర ఇక్కట్లు
అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు విమర్శలు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 03)
ఒకటి నుంచి 15వ తేదీ లోపు అందించాల్సిన రేషన్ బియ్యం మూడో తేదీ వచ్చిన పేదలకు బియ్యం అందలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మార్కాపురం రేషన్ బియ్యం గోడౌన్ కింద 143 షాపులు ఉన్నాయి. ఇందులో ఇంకా 81 షాపులకు రేషన్ బియ్యం అందక గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు విమర్శలు వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం (తరువాయి 4లో...)

## అంతర్జాతీయస్థాయిలో ఏపీ పరువు తీసేలా జగన్ చర్యలు

రాష్ట్ర ప్రయోజనాల కంటే వ్యక్తి ప్రయోజనాలే జగన్ కు ముఖ్యం
జగన్ 5 ఏళ్ల పాలనలో విద్యుత్ శాఖకు కోట్లాది రూపాయలు నష్టం
ఐటీ, ఏఐ పరిజ్ఞానంతో వాతావరణ అధ్యయనం, విద్యుత్ డిమాండ్ అంచనాలు
ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 03)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీశాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఏ రాష్ట్రంలోనైనా అభివృద్ధి, పెట్టుబడులు, ప్రజల సంక్షేమం లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు పని చేయాల్సి ఉంటుందని, కానీ జగన్ మాత్రం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ శాఖకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లడమే కాకుండా, రాష్ట్ర పారిశ్రామిక వాతావరణం కూడా పూర్తిగా దెబ్బతిన్నదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ (పీపీఏ) రద్దు చేయడం ద్వారా పెట్టుబడిదారుల్లో తీవ్ర అభద్రతా భావాన్ని కలిగించారని, ఇది అంతర్జాతీయ వేదికలపై రాష్ట్ర గౌరవాన్ని తగ్గించిందని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడం సురక్షితం కాదంటూ కొన్ని విదేశీ సంస్థలు సాక్షాత్తూ భారత ప్రధాని కార్యాలయానికే ఫిర్యాదు చేసిన ఉదంతాన్ని ఆయన ప్రస్తావించారు. ఇలాంటి వివాదాస్పద నిర్ణయాల వల్ల కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని పరిహారంగా చెల్లించాల్సి వచ్చిందని, ఇన్ని తప్పిదాలు చేసిన జగన్ ఇప్పుడు మళ్ళీ పెట్టుబడుల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. దేశ చరిత్రలో మొదటిసారిగా విద్యుత్ చార్జీలను ట్రూ డౌన్ చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల ఎదురవుతున్న ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూనే, ప్రజలపై భారం తగ్గించేలా నాణ్యమైన విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. గతంలో రాష్ట్రాన్ని వీడి వెళ్ళిన పెట్టుబడిదారుల్లో తిరిగి నమ్మకాన్ని కలిగించేలా ప్రభుత్వం పారదర్శక విధానాలను అనుసరిస్తోందని ఆయన వివరించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగాన్ని ఆధునీకరిస్తున్నామని, ఇందులో భాగంగా కృత్రిమ మేధస్సు, ఐటీ సాంకేతికతలతో వాతావరణ పరిస్థితులను విశ్లేషించి విద్యుత్ డిమాండ్‌ను ముందే అంచనా వేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు అందించేందుకు బ్యాటరీ స్టోరేజ్, స్వాపింగ్ విధానం, పంప్డ్ స్టోరేజ్, పునరుత్పాదక ఇంధన వనరుల వంటి వినూత్న పద్ధతుల ద్వారా తమ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

## పెదారికట్ల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సాంఘీక సంక్షేమ శాఖ డిడి ఎన్ లక్ష్మా నాయక్

విద్యార్థులతో కలిసి అల్పాహారం
ఆహార నాణ్యతపై సంతృప్తి
పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ
100% ఉత్తీర్ణతే లక్ష్యం
వెనుకబడిన విద్యార్థుల కోసం రెమెడియల్ టీచింగ్
వార్డెన్‌కు కీలక ఆదేశాలు



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మార్చి 03)
జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు 'వన్ ఆఫీసర్ – వన్ ఇన్స్టిట్యూట్' కార్యక్రమంలో భాగంగా మార్కాపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మా నాయక్ మంగళవారం ఉదయం పెదారికట్లలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు, పారిశుధ్యాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. (తరువాయి 4లో...)

## లే అవుట్స్‌లో అర్హులైన లబ్ధిదారులకు వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 03)
ఒంగోలు నగర కార్పోరేషన్ పరిధిలో పేదల గృహ నిర్మాణాలకు నిర్దేశించిన లే అవుట్స్‌లో అర్హులైన లబ్దిదారులకు వీలైనంత తొందరగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావులతో కలసి మున్సిపల్, రెవెన్యు అధికారులతో సమావేశమై ఒంగోలు నగర కార్పోరేషన్ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదలకు ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలన్న లక్ష్యంతో ఒంగోలు నగర కార్పోరేషన్ పరిధిలో అగ్రహారం, యరజర్ల వద్ద లే అవుట్స్‌ను వేయడం జరిగిందని, ఈ రెండు లే అవుట్స్‌లో అర్హులైన లబ్దిదారులకు వీలైనంత తొందరగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఒంగోలు నగరంలో నిరుపయోగంగా, ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో పిపిపి పద్దతిలో నగర కార్పోరేషన్‌కు ఆదాయం వచ్చేలా షాప్స్, మాల్స్ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు తహసిల్దార్ మధుసూదన్ రావు, రిజిస్ట్రేషన్, సర్వే అధికారులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో 141 మందికి రూ.1.07 కోట్ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

చెక్కులను స్వయంగా అందించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల
ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 03)
ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గంలోని మార్కాపురం టౌన్, మార్కాపురం మండలం, కొనకనమిట్ల, తర్లుపాడు, పొదిలి మండలాలకు చెందిన 141 మంది కి సుమారు రూ.1,07,04,907 ల సీఎం (తరువాయి 4లో...)



## టీడీపీలోకి వైసీపీ నేతలు






**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 03)**

పొదిలి మండలం కుంచేపల్లి గ్రామం నుంచి వైసీపీని వీడి కుంచేపల్లి డీలర్ వరికుంట్ల పౌలు, మాజీ ఎంపిటిసి మెంబర్ కుమారుడు వరికుంట్ల వినోద్‌లు మంగళవారం సాయంత్రం మార్కాపురంలోని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వగృహంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షుడు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాషలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పొర చికిత్స వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జేసీ పులి శ్రీనివాసులు





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 03)**

దోర్నాల పట్టణంలో శంకర నేత్రాలయ- పుట్టపర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటిపొర చికిత్స వైద్య శిబిరాన్ని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ప్రాంతంలో ఇటువంటి ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10 రోజులు పాటు జరిగే ఈ వైద్య శిబిరం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సిబ్బందిని, మీడియా వారిని కోరారు. ఖరీదైన వైద్యాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చిన శంకర నేత్రాలయ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైపాలెం తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, డీఎస్పీ నాగరాజు, కార్యక్రమ ముఖ్య నిర్వాహకులు వెలుగొండరెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంప్రోక్షణతో తెరచుకున్న శ్రీగిరి ఆలయం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 03)**

చంద్రగ్రహణం సందర్భంగా ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7:30 వరకు మూసివేసారు. సాయంత్రం శ్రీగిరి ఆలయ అర్చకులు వేద పండితులు సంప్రోక్షణ నిర్వహించి భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యాన్ని కలుగ చేసారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలాదేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, తదితరులు పర్యవేక్షించారు.

# పెదారికట్ల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సాంఘీక సంక్షేమ శాఖ డిడి ఎన్ లక్ష్మా నాయక్





క్షేత్రస్థాయి పరిశీలన :

ఉదయం 7:30 గంటలకే వసతి గృహానికి చేరుకున్న డిడి విద్యార్థులతో కలిసి కూర్చుని ఇడ్లీ, చట్నీ అల్పాహారాన్ని భుజించారు. ఆహార నాణ్యతను స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వంటగది, స్టోర్ రూమ్, తాగునీటి వసతులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన "100 రోజుల ప్రత్యేక ప్రణాళిక"ను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు (రెమిడియల్ టీచింగ్) నిర్వహించి అందరితో సమానంగా ముందుకు తీసుకురావాలని వార్డెన్‌ను ఆదేశించారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, కళలు, సమస్య పరిష్కార నైపుణ్యాల పెంపు పై దృష్టి సారించాలని సూచించారు. వసతి గృహాల్లో ప్రతిరోజూ 'ముస్తాబు' (పరిశుభ్రత) కార్యక్రమం నిర్వహించాలని, విద్యార్థుల సంక్షేమం, మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెదారికట్ల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో 141 మందికి రూ.1.07 కోట్ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కొనకనమిట్ల మండలం నుంచి 30 మందికి రూ.18,57,621లు, పొదిలి పట్టణం నుంచి 9 మందికి రూ.4,53,309లు, పొదిలి మండలం నుంచి 26 మందికి రూ.14,51,890లు, తర్లుపాడు మండలం నుంచి 14 మందికి రూ.5,99,735లు, మార్కాపురం టౌన్ నుంచి 30 మందికి రూ.15,15,211లు, మార్కాపురం మండలం నుంచి 18 మందికి రూ.9,28,270లు, నియోజకవర్గం మొత్తం మీద 141 మందికి రూ.1.07 కోట్ల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం ఆర్థిక నష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు ప్రజల కష్టాలు తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నేటికీ అందని రేషన్ బియ్యం

పేద ప్రజల ప్రాణాలతో చలగాటమాడుకుంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ బియ్యం వల్ల అనేక పేద కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నప్పటికీ అవి సకాలంలో అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే జిల్లాఅధికారులు స్పందించి పేద ప్రజలకు అందించే రేషన్ బియ్యం, ఇతర సరుకులు సకాలంలో అందించి పేదలను ఆదుకోవాలని కార్డుదారులు కోరుతున్నారు.

## లే అవుట్స్‌లో అర్హులైన లబ్ధిదారులకు వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి




# చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలు మూసివేత



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 03)**

చంద్రగ్రహణం సందర్భంగా ఒంగోలు నగరంలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవ ఆలయంన్ని ఉదయం ఈవో రావెళ్ల శివశంకర్ మూసివేశారు. అలాగే నగరంలోని దేవాలయాలు మూతపడ్డాయి. సాయంత్రం సుమారు 6:30 గంటల నుండి సుమారు 6:55కి గ్రహణం వీడింది. చంద్రగ్రహణం అనేది సూర్యుడు, చంద్రుడు మధ్య భూమి ఒకే సరళరేఖలో వచ్చినప్పుడు సంభవించే ఒక ఖగోళ దృశ్యం సమయంలో భూమి యొక్క నీడ చంద్రుడు పై పడటం వల్ల చంద్రుడు పూర్తిగా లేదా పాక్షికంగా కనిపించకుండా పోతాడు. లేదా ఎర్రటి రంగులో కనిపిస్తాడు ఇది పౌర్ణమి రోజున మాత్రమే జరుగుతుంది. మరల బుధవారం దేవాలయాలు ఉదయం శుద్ధిచేసి మూతపడిన దేవాలయాలను తెరుస్తారు. పాలపర్తి లక్ష్మీనారాయణ ఆలయ అర్చకులు, స్టాఫ్, తదితరులు









# అక్రమ అరెస్టులను ఖండిస్తూ మానవహారం







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 03)**

అంగన్వాడిలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, విజయవాడ మహాధర్నాలో పాల్గొన్న అంగన్వాడి రాష్ట నాయకత్వం అక్రమ అరెస్టులను ఖండిస్తూ స్థానిక ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ ఒంగోలు ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద గల చర్చి సెంటర్‌లో మంగళవారం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు ప్రాజెక్ట్ కార్యదర్శి కె ఏమీమా అధ్యక్ష వహించారు. యూనియన్ జిల్లా సెక్రెటరీ ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాజంలో పేద గర్భిణీ బాలింతలు చిన్నపిల్లలకు సేవలందిస్తున్న అంగన్వాడీలను నిర్లక్ష్యంగా చేస్తున్నాయి. ఐసిడిఎస్ ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తయిన నేటికీ అంగన్వాడీ కార్మికులకు గుర్తించలేదు. కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, సౌకర్యాలు అమలు చేయడం లేదు. 2019 నుండి పెరుగుతున్న ధరలు అనుగుణంగా వేతనాలు పెంచలేదు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఐసిడిఎస్ వేతనాలు పెంచాలని, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాజెక్టు కేంద్రాల వద్ద గత నెల 22వ తేదీ నుండి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో మార్చి 3వ తేదీన విజయవాడ మహా ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ వేల సంఖ్యలో పాల్గొన్నారు. గత సమ్మె కాలంలో ఒప్పందాలను అమలు చేయాలని చెప్పేసి జరిగే మహాధర్నాలో కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం 4:30 సమయంలో మహా ధర్నాలో విజయవాడ మహాధర్నా పాల్గొన్న అంగనవాడి రాష్ట్ర నాయకత్వం అధ్యక్ష కార్యదర్శులు, హెల్పర్స్ వర్కర్స్, రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు ప్రయోగించి నిద్ర కళలు మహిళలను ఉన్న అంగన్వాడి కార్మికుల్ని పోలీసులు ఉపయోగించి బలవంతంగా ఈడ్చుకొని గాయాలతోటి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి హెల్పర్స్ వర్కర్స్ పోలీసులు వాహనాల్లో వివిధ పోలీస్ స్టేషన్లో తీసుకెళ్లి అరెస్టు చేయటం అనేది దుర్మార్గ చర్య అని అన్నారు. ఈ చర్యలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మానుకొని అంగన్వాడి వర్కర్స్ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి మహేష్ మాట్లాడుతూ అంగనవాడి వర్కర్స్ గత వైసీపీ ప్రభుత్వం సందర్భంగా 42 రోజులు పాటు సుదీర్ఘమైన పోరాటం చేశారు. సమ్మె డిమాండ్లు పరిష్కారం చేస్తామని కోరారు. ఆ సందర్భంలో ప్రతిపక్షంలో ఉన్న ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అంగనవాడి వర్కర్ స్ ధర్నా శిబిరా ధర్నా ధర్నా శిబిరాల దగ్గరకు వచ్చి సైకో ప్రభుత్వం కొద్ది రోజుల్లో పోతుంది, రానున్న మన ప్రభుత్వం వస్తది అంగన్వాడి సోదరుమణిలుకు న్యాయమైన డిమాండ్ పరిష్కారం చేస్తాం కనీస వేతనాలు అమలు చేస్తావ్ సమ్మె డిమాండ్ల పరిష్కారం చేస్తామని హామీలు ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు మాసాలవుతున్న నేటికీ సమ్మె డిమాండ్ కానీ సమ్మె డిమాండ్ కానీ అంగన్వాడి కనీస వేతనాలు అమలు చేయడం కానీ సమస్యల పరిష్కారం చేస్తావని కానీ స్పష్టమైన హామీ నేటి కూడా ప్రకటించలేదు విజయవాడలో మహాధర్నాలో పాల్గొన్న అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ రాష్ట్ర నాయకత్వం పై పోలీసు యంత్రం గాని ఉపయోగించి, న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని చెప్పేసి పోరాటం చేస్తుంటే మహిళలని కూడా చూడకుండా తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేయటం వీటచికి వెళ్ళటం గాయాలు పరచడం సిగ్గుమాలిన ప్రభుత్వాన్ని తెలియజేశారు, కూటమిలో ఉన్న జనసేన, టిడిపి, బిజెపి పార్టీలు న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం తగిన బుద్ధి చెబుతారని అక్రమ అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని న్యాయమైన డిమాండ్ పరిష్కారం చూపాలని లేని పక్షుల్లో అంగన్వాడి పోరాటాలకు సిఐటియు ప్రత్యక్షంగా పోరాటాల్లో పాల్గొంటుందని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్ మజుందార్, జి రమేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ బడ్జెట్ సమావేశాల్లో మూడు లక్షల కోట్ల రూపాయలు ప్రవేశపెట్టింది కనీసం అంగన్వాడి వర్కర్స్ వేత్తనాలను పెంచే విషయంలో కానీ ఐసిడిఎస్ ని అభివృద్ధి నిధులు కానీ ప్రస్తావం లేదు. ఈరోజు రాష్ట్రమంతా అప్పుల మాయమైందని జీతాలు పెంచడానికి ఉద్యోగులకు, కార్మికులకు నిధులు లేవని చెప్పేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేస్తున్నారు. ఈరోజు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి హెలికాప్టర్లకు ప్రయాణాలు ఎలా వచ్చిందని ఎలా ఖర్చు పెడతారు అని రాష్ట్రమంతా అప్పుల్లో ఉంటే జలసాల కోసం మూడు హెలికాప్టర్లో ఎలాగా ఉపయోగిస్తారని తెలియజేశారు. ఉద్యోగులకు పిఆర్సి ప్రకటించమన్న, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉంది పెంచడానికి అవకాశాలు లేవని మాయమాటలు చెబుతున్న కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం దగ్గరకొచ్చిందన్నారు. ఉద్యోగులు, కార్మికులు, ప్రజలందరికి గత ప్రభుత్వానికి ఏ పద్ధతిలో బుద్ధి చెప్పారో అదే పద్ధతిలో బుద్ధి చెప్తారని తెలియజేశారు. అంగన్వాడి వర్కర్స్ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే స్వామిరెడ్డి, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు కేవి సుబ్బమ్మ, ఏ పద్మ, పి నిర్మలదేవి, శేషమ్మ, సంధ్య, మాధవి, శోభ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ప్రమోషన్ సీనియార్టీ సరి చేయాలి
## యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 03)**

ప్రకాశం జిల్లా ఉపాధ్యాయుల ప్రమోషన్ సీనియార్టీ లిస్టు అసంబద్ధంగా, తప్పుల తడకగా విడుదల చేయడం జరిగింది. ఇందులో ప్రమోషన్ తీసుకున్న వారి పేర్లు రిటైర్డ్ అయిన వారి పేర్లు అట్లాగే ఉంచి సీనియార్టీ లిస్టును విడుదల చేశారు. 2002 నవంబర్ నెలలో పదోన్నతులు పొందిన గణితం, ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ ఉపాధ్యాయుల సీనియార్టీ కూడా మెరిట్ ప్రకారం తయారు చేసి హెచ్ఎం సీనియారిటీ జాబితాలో చేర్చవలసి ఉన్నది. స్కూల్ అసిస్టెంట్, సెకండ్ గ్రేట్, పిఎస్ హెచ్ఎం, జాబితాలో టిఐఎస్ ఆధారంగా డేట్ అఫ్ జాయినింగ్ ప్రకారం సీనియార్టీ లిస్టును విడుదల చేశారు. ఇది అసంబద్ధం. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు దయచేసి తప్పులు లేని హై స్కూల్ హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ జాబితాలు ప్రకటించాలని రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ హై సంయుక్తంగా డిమాండ్ చేశారు.

## అంగన్వాడీల పై చిన్నచూపు తగదు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 03)**

పట్టణంలోని కోర్టు సెంటర్ వద్ద అంగన్వాడీ కార్యకర్తలు మానవహారం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో తమ జీతాలు, సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్వాడీలను తెల్లవారుజామున అరెస్టు చేసి, వారు ఎక్కడ ఉన్నారో కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయకపోవడం అన్యాయమని మండిపడ్డారు. గతంలో తాము ధర్నాలు చేసినప్పుడు తమ వద్దకు వచ్చి హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మహిళలకు అండగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం ఈరోజు మహిళలపైనే కఠిన చర్యలు తీసుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. వెంటనే చర్చలకు పిలిచి తమ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో అమరావతిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## 4న అక్షరాంధ్ర ప్రీ ఫైనల్ పరీక్ష
## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 03)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్చి 4వ తేదీన జిల్లా వ్యాప్తంగా అక్షరాంధ్ర ప్రీ ఫైనల్ పరీక్ష నిర్వహణకు జిల్లా కలెక్టర్ పి రాజబాబు నేతృత్వంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 1,00,900 మంది అభ్యాసకులను నమోదు చేయడమైనది. స్వయం సహాయక సంఘాలు, శ్రమశక్తి సంఘాల్లోని స్త్రీ, పురుషులను వాలంటరీ టీచర్లచే గ్రామాల్లో శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. మార్చి 15న ఫైనల్ పరీక్ష జరుగుతుంది. అభ్యాసకుల సంసిద్ధత కార్యక్రమంలో భాగంగా ప్రీ ఫైనల్ పరీక్ష నిర్వహించాలి. డిఆర్డిఏ, డ్వామా, మెప్మా, సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఏపిఎమ్ లు, సిఎంఎం లు, ఏపిఓలు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు అలాగే విఓఏ లు వాలంటరీ టీచర్లు పరీక్షల నిర్వహణకు సహకరించాలని కోరుతున్నామన్నారు. అభ్యాసకులకు సరఫరా చేయబడిన సాధన పత్రాలు (వర్క్ బుక్) నందు చివర గల 5వ వర్క్ షీట్‌ను ప్రీ ఫైనల్ పరీక్ష పత్రంగా నిర్ణయించడమైంది. కావున వాలంటరీ టీచర్లు ప్రీ ఫైనల్ పరీక్షల తప్పనిసరిగా అభ్యాసకులు హాజరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకాశం జిల్లా వయోజన విద్య డిప్యూటీ డైరక్టర్ జగన్మోహనరావు తెలిపారు.

## మహిళ, బాలికల భద్రతే లక్ష్యం
## సైబర్ సెక్యూరిటీ డిజిటల్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 03)**

కనిగిరి పట్టణ పరిధిలోని కాశిరెడ్డి కాలనిలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళలు, బాలికలు డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండేందుకు సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న ఈ కాలంలో ఆన్‌లైన్ మోసాలు, సైబర్ వేధింపులు, ఫేక్ అకౌంట్లు, ఓటిపి మోసాలు వంటి ప్రమాదాల నుంచి రక్షణ పొందే విధానాలపై వివరించారు. ఈసందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తే రక్షణ అని, ప్రతి మహిళ తన డిజిటల్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డిజిటల్ యుగంలో, సైబర్ సెక్యూరిటీ అనేది వ్యక్తిగత మరియు వ్యాపార సమాచారం యొక్క భద్రతకు ఒక అవసరమైన కవచమని అన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బలమైన పాస్‌వర్డ్‌లు ఎలా సెట్ చేసుకోవాలి ఒటిపి, బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పకూడదని ఫేక్ లింకులు, ఫిషింగ్ మెసేజెస్ గుర్తించడం సోషల్ మీడియా ప్రైవసీ సెట్టింగ్స్ వినియోగం పై అవగాహన కలిగించారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ పార్వతి, పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ చట్టపరమైన రక్షణలు

చట్టపరమైన చర్యలపై అవగాహన కలిగిస్తూ సైబర్ నేరాలపై ఫిర్యాదు చేసేందుకు 1930 హెల్ప్‌లైన్ మహిళల రక్షణ కోసం 181 హెల్ప్‌లైన్ సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం అధికారిక పోర్టల్ వివరాలు తెలియజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెప్మా సిఎల్ఆర్‌పి దీపిక, ఆర్‌పి కళావతి, అంగన్వాడీ టీచర్, ఎస్‌హెచ్‌జి మహిళలు, బాలికలు, ఎన్‌జిఓ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 03)**






గత ప్రభుత్వ హయాంలో 42 రోజులుగా జరిగిన సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తమ వేతనాలను పెంచాలని, సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం గ్రాట్యుటి చెల్లించాలని, ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లాలలో గత వారం రోజులుగా దీక్షలు చేసిన అనంతరం మార్చి 2న చలో విజయవాడ మహా ధర్నాకు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), ఇతర సంఘాలు పిలుపిచ్చారు. మార్చి 2న అంగన్వాడీ ధర్నా శిబిరం పైన తెల్లవారుజామున పోలీసులు దాడి చేసి, అక్రమంగా అరెస్టు చేశారు. అరెస్ట్ చేసిన వారిని ఏలూరు జిల్లా తాడేపల్లిగూడెం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండిస్తూ స్థానిక సిడిపివో ఆఫీస్ నుంచి డాక్టర్ ప్రసాద్ హాస్పిటల్ వరకు ర్యాలీ చేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ మానవహారంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఉలవపాడు ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ ఇందిరావతి, వాకా లతారెడ్డి, కరేడు సెక్టార్ నుండి సిహెచ్ పద్మజ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు ద్వారా అంగన్వాడీల అక్రమంగా అరెస్ట్ చేసి రాష్ట్రంలోని సుదూర ప్రాంతమైన తాడేపల్లి గూడెం పోలీస్ స్టేషన్ కి ఉలవపాడు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లను తరలించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే, ఆ సమ్మె శిబిరాల వద్దకు అప్పటి తెలుగుదేశం నాయకులు, ఇప్పటి ఎమ్మెల్యేలు వచ్చి మీకు న్యాయం చేస్తాం, మీకు వేతనాలు పెంచుతాం అన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. వేతనాలు అడిగితే డబ్బులు లేవంటారా, ఆందోళన ముగించమని చెప్తారా. ఇటీవల బడ్జెట్ సమావేశాలు సందర్భంగా ఒక్కొక్క ఎమ్మెల్యేకి, వారి కుటుంబానికి లక్ష రూపాయలు కూపన్ ఇవ్వలేదా? ఈ ప్రభుత్వం అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేల కైతే డబ్బులు ఉంటాయా? అంగన్వాడి ల వేతనాలు పెంచమంటే డబ్బులు ఉండవా! ఇదేమి ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. వేతనాలు పెంచేంతవరకు మా ఆందోళన ఆగదు అని హెచ్చరించారు. ఈ బడ్జెట్ సమావేశాల ముగింపులోపు వేతనాలను పెంచుతూ ప్రకటన చేయాలని, లేనట్లయితే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో సిఐటియు గుడ్లూరు మండల కన్వీనర్ కొట్టే. వెంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మిట్టనొసల సుభాను ,అంగన్వాడి యూనియన్ నాయకులు ఎస్ గీత, వి మార్తమ్మ, ఏ నాగమణి, సి హెచ్ వరలక్ష్మి, పర్రె తిరుపతమ్మ, పి రమణ, ఎస్ కే పరిమా, కే రమాదేవి, పి ప్రసన్న, యం పద్మ, అమరా గీత, డి శివలీల, పద్మశ్రీ, సుస్మిత, హెల్పర్ల లీడర్లు కే సుమణి, యం సుశీల, కే అంజమ్మ, ప్రమీల, వసంత, తదితరులు పాల్గొన్నారు.

# విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళల 2కే రన్ విజయవంతం




(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 03)

మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలలో చైతన్యం, ఉత్సాహం నింపడానికి మంగళవారం పొదిలి పట్టణంలో వందలాది మంది మహిళామణులచే దేశభక్తి, జాతీయ నినాదాలతో అమరావతి ఫౌండేషన్ అధ్యక్షురాలు, బెల్లంకొండ విద్యాసంస్థల సిఈఓ బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం ఘనంగా విజయవంతంగా నిర్వహించారు. 2కే రన్ ర్యాలీకి ప్రారంభ సూచికగా పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ సుధామారుతి, సూపర్ వైజర్ సుభాషిని, నిర్మమహేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్, నియోజకవర్గ టిడిపి నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, బిట్స్ విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, వీరిశెట్టి కాలేజీ కరెస్పాండంట్ మద్దుల శ్రీనివాసులు, బిజెపి జిల్లా మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష, బిజెపి పట్టణ మైనారిటీ మోర్చా కన్వీనర్ షేక్ భాష, టిడిపి నాయకులు కల్లూరి రవికుమార్‌రెడ్డి, తదితరులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ, వివిధ ప్రభుత్వేతర సంస్థలలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల మహిళా ప్రతినిధులు అందరు సమన్వయంతో ఈ కార్యక్రమంలో పాల్గొని 2కే రన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. మహిళల ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మీడియా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి, స్థానిక అధికారులు, అన్ని రాజకీయ పక్షాల నాయకులకు పేరు పేరున అమరావతి ఫౌండేషన్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.











## గుర్తుతెలియని యువకుడు మృతి సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసుల బృందం





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 03)

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని తుమ్మలచెరువు, చెన్నారెడ్డిపల్లి గ్రామాలకు వెళ్లే పొలాల రహదారిలో జరిగింది. రహదారిలో ఒంటి పై ఎలాంటి దుస్తులు లేకుండా విగత జీవిగా రోడ్డు ప్రక్కన పడి ఉన్న మృతుడి శవాన్ని చూసి రైతులు కొందరు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. దీంతో హెడ్ కానిస్టేబుల్ సూర్య, కానిస్టేబుళు ్ల జనార్ధన్, రఘులు సంఘటన స్థలానికి చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మృతుడి మరణం హత్యనా లేక ఆత్మహత్యనా అనే కోణంలో పరిశీలించి మరిన్ని వివరాలు తెలుసుకోవాల్సి ఉందన్నారు. ఈ మృతుడు మార్కాపురం పట్టణానికి చెందిన టైపిస్ట్ పువ్వాడ గురుప్రసాద్ కుమారుడు గురుమౌజ్‌గా విశ్వసనీయంగా తెలిసినట్టు సమాచారం. ఎస్ఐ బ్రహ్మనాయుడు కేసు నమోదు చేసి పూర్తి వివరాల కోసం దర్యాప్తు చేస్తామన్నారు.

# జనాభా లెక్కలను సమగ్రంగా జరపాలి

## జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 03)

2027 జనాభా లెక్కల సేకరణ సమగ్రంగా జరపాలని జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు తెలిపారు. తర్లుపాడు మండలం కలజువ్వలపాడు లోని జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవో, మున్సిపల్, ఏఎస్‌వో లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమం లో మొదటిరోజు పాల్గొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ త్వరితగతిన ఈ జనాభా లెక్కల సేకరణ పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అధికారులు అందరూ వారికి కేటాయించిన విధులను సమగ్రంగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. సెన్సెస్ విభాగం అడిషనల్ డైరెక్టర్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ డిజిటల్ విధానంలో చేపడుతున్నట్లు వివరించారు. మొదటి విడతలో ఇళ్ల గనణ, రెండో విడతలో జనాభా లెక్కల తో పాటు కుల గణన చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలే తమ వివరాలను స్వయంగా ఇంటి వద్ద నుంచే నమోదు చేసుకునేలా ప్రత్యేక పోర్టల్ తీసుకొచ్చామని తెలిపారు. ఇక్కడ మూడు రోజులు శిక్షణ పొందిన వారు మండల స్థాయిలో సిబ్బందికి దీనిపై అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. మార్కాపురం జిల్లాలో మొత్తం 497 గ్రామాల్లో ఈ జనాభా సేకరణ లెక్కలు చేపట్టి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మే నెల 1నుంచి 30 వ తేది వరకు మొదటి మొదటి విడత కార్యక్రమాన్ని సమగ్రంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బిసీహెచ్. ఓబులేసు, మార్కాపురం ఆర్డీవో పి ప్రభాకర్, కనిగిరి ఆర్డిఓ ఎం శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# ఎస్ఎస్ఎన్‌లో ఘనంగా హోళీ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 03)

స్థానిక ముంగమూరు రోడ్లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా ఘనంగా హోళీ వేడుకలు జరిగినట్లు కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి రంగు రంగుల పూలతో కళకళలాడే వసంత ఋతువు ప్రారంభానికి, చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా హోళీ పండుగ జరుపుకుంటారని, కుల మత బేధాలు మరచి పరస్పరం రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ జరుపుకునేరోజు అని, హోళీ పండుగ ఐక్యతకు, స్నేహ భావనకి ప్రతీక అని, మన దేశ సంస్కృతి లో హోళీ కి ప్రత్యేక స్థానం ఉంది అని,ఈ పండుగ ద్వారా పరస్పరం ప్రేమ సహనం, సఖ్యత పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం రంగుల పండుగ అయిన హోళీ వేడుకలను ఉత్సాహంగా మరియు ఆనందంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు కలసి పరస్పరం రంగులు చల్లుకుంటూ సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు. కళాశాల ప్రాంగణం రంగుల కాంతులతో కళకళలాడింది.విద్యార్థులు సాంస్కృతిక, నృత్యాలు, పాటలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమం ప్రశాంతంగా సంతోషకరమైన వాతావరణం లో ముగిసింది. ఈ వేడుక ద్వారా విద్యార్థులలో ఐక్యత, స్నేహం, సహకార భావం మరింత బలపడింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు టి రాజేంద్ర బాబు, పి నీలిమ, బి శ్యామల, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖరరెడ్డి, అధ్యాపకులు శ్రీకాంత్, జోసెఫ్, పూర్ణచంద్రరావు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.





# ఊరి బడిని కాపాడుకుందాం యుటిఎఫ్ నాయకులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 03)

ఊరి బడిని కాపాడుకుందాం అనే నినాదంతో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి అన్నారు. మంగళవారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై కార్యక్రమాన్ని ఆహ్వానంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి హాజరై మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ప్రభుత్వ బడులలో విద్యార్థులు చేర్పించి ఊరి బడిని కాపాడుకుందాం అనే నినాదంతో యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఒక కార్యక్రమాన్ని స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టిందన్నారు. మార్చి నెల ఒకటో తేదీన యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయం విజయవాడలో జరిగిన సమావేశంలో అత్యధికంగా విద్యార్థులను ఎన్రోల్మెంట్ చేసిన మొదటి ఐదు స్థానాలు పొందిన జిల్లాలకు ఒక లక్ష రూపాయలు, రూ.70 వేలు, రూ.60వేలు, రూ.30వేలు బహుమతులుగా ఇస్తామని రాష్ట్ర సంఘం జిల్లా శాఖలకు తెలియజేసిందన్నారు. అదే స్పూర్తితో ప్రకాశం జిల్లా శాఖ వివిధ మండల శాఖలకు మీ మండలంలోని అత్యధికంగా ఎన్రోల్మెంట్ విద్యార్థులను చేసిన వారికి ప్రత్యేకమైన బహుమతులు ఇస్తామని తెలియజేశారు. యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ప్రభుత్వ బడులను బలోపేతం చేయుటకు ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించుటకు ప్రత్యేకమైన ఒక మహోన్నతమైన కార్యక్రమాన్ని ఉపాధ్యాయుల మధ్య పోటీ తత్వంతో ప్రోత్సహిస్తుందన్నారు. దీనిలో వివిధ మండల శాఖలు పాల్గొని మన ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు డి వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయంగా అమెరికా సామ్రాజ్యవాదంతో బలహీనమైన దేశాలపై బాంబులతో మిస్సైల్స్ తో దాడులు చేసి ఇరాన్ దేశ అధ్యక్షుడు కుటుంబంతో సహా పిల్లల ను మహిళలు వృద్ధులను అతి క్రూరంగా చంపేస్తుందన్నారు. దీన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఖండించాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ యుటిఎఫ్ త్వరలో చేపట్టబోయే 3.0 రణభేరి కార్యక్రమానికి సన్నద్ధం కావాలని, రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్సి కమిషన్ వేయాలని, ఐఆర్ 29 శాతం ప్రకటించాలన్నారు. జిల్లా అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు 25వేల కోట్ల రూపాయలు బకాయిల కు వాటికి సంబంధించి ఒక రూట్ మ్యాప్ ప్రకటించాలని తక్షణమే సరెండర్ లీవ్ బకాయిలు, డీఏ బకాయిలు మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు జిల్లా వై వెంకట్రావ్, సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, జిల్లా కోశా అధికారి ఎన్ చిన్నస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి రాజ సులోచన, జే బాబురావు, జిల్లా కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, సిహెచ్ ప్రభాకర్రెడ్డి, ఎం సంధ్యారాణి, వైఎస్ఎన్ జ్యోతి, మీనిగ శీను, టీ రాజశేఖర్, పి రామాంజనేయులు, ఎస్డివి ప్రసాద్, ఎం మాలకొండయ్య, జి మధుసూదన్రావు, పి వలి ఖాన్, పాల్గొన్నారు.






# ఆపదలో ఆసరాగా ప్రభుత్వం

**అత్యవసర వైద్యానికి ఎమ్మెల్యే ఏలూరి వెన్నుదన్ను**

**అత్యవసర వైద్య చికిత్సలకు తక్షణ స్పందన**

**3కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం**

**ఎల్ఓసి ద్వారా రూ.9.89 లక్షలు మంజూరు**




(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మార్చి 03)

ప్రాణాపాయ స్థితిలో చికిత్స కోసం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం తలుపుతట్టిన మూడు కుటుంబాలకు ఆశాకిరణంగా నిలిచారు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. బాధితుల ఆవేదనను వ్యక్తిగతంగా స్వీకరించి, ప్రభుత్వంతో సమన్వయం చేసి ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా ఎల్ఓసి మంజూరు అయ్యేలా తక్షణ చర్యలు చేపట్టారు. క్యాన్సర్, గుండె సంబంధిత మరియు బేబీ అత్యవసర వైద్య అవసరాల కోసం మొత్తం రూ.9.89 లక్షల ఆర్థిక సహాయం అందడంతో చికిత్సకు మార్గం సుగమమై, ఆందోళనలో ఉన్న కుటుంబాలకు ఒక భరోసాగా ఎమ్మెల్యే ఏలూరి ధైర్యం కల్పించారు. ప్రజల ఆపదను తన బాధ్యతగా భావించిన ప్రజా ప్రతినిధి స్పందన, ప్రభుత్వం, ప్రజాప్రతినిధి సమన్వయం కలిసి మూడు కుటుంబాలకు ఎమ్మెల్యే సాంబన్న ఆసరాగా, వెన్నుదన్నుగా నిలిచారు. మార్టూరు, కారంచేడు మండలాల్లో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురు బాధితులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మానవీయంగా స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) కింద మొత్తం రూ.9,89,847ల ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.

**క్యాన్సర్ బాధితురాలికి రూ.6 లక్షలు మంజూరు...**

కారంచేడు మండలం కారంచేడు గ్రామానికి చెందిన పోతిని విజయలక్ష్మి క్యాన్సర్ వ్యాధితో తీవ్రంగా బాధపడుతూ అత్యవసర చికిత్స అవసరమైన పరిస్థితి ఏర్పడింది. కుటుంబ ఆర్థిక స్థితి బలహీనంగా ఉండటంతో స్థానిక నాయకులను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి వెంటనే స్పందించి సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసి కింద రూ.6 లక్షల చెక్కును మంజూరు చేయించారు. దీంతో కుటుంబానికి గణనీయమైన ఊరట లభించింది.

**గుండె చికిత్సకు రూ.2 లక్షలు...**మార్టూరు మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన సోమల





ఆంజనేయులు గుండె సంబంధిత అత్యవసర చికిత్స కోసం సహాయం కోరగా, ఎమ్మెల్యే సిఫారసుతో రూ.2 లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది. అవసరమైన వైద్యం అందుకునేందుకు ఈ సహాయం దోహదపడింది.

**చిన్నారికి వైద్య సహాయం రూ.1.89 లక్షలు...**

మార్టూరు మండలం ద్వారకపాడు గ్రామానికి చెందిన పాలపర్తి శారద కుమార్తెకు అత్యవసర వైద్య చికిత్స అవసరమవడంతో, ఎమ్మెల్యే ఏలూరి సిఫారసుతో రూ.1,89,847ల ఎల్ఓసి చెక్కు మంజూరు చేయించారు.

**మానవీయ దృక్పథంతో సేవలు...**ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆపద సమయంలో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అవసరమైన వారికి ప్రభుత్వ పథకాల ద్వారా మరింత సహాయం అందేలా కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అత్యవసర సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం కుటుంబాలకు ఆశాకిరణంగా మారింది. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే సేవలను స్థానికులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కామేపల్లి హరిబాబు, మిన్నకంటి రవి, పెంట్యాల శరత్, పర్వతాలు, శ్రీరామ్ మూర్తి, రామకృష్ణ, క్యాంపు కార్యాలయ ప్రతినిధులు చెక్కులను అందజేశారు.

# మైనార్టీ నాయకులతో సమావేశమైన ఏపి మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్

**మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్**





(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 03)

పొదిలి పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ మంగళవారం రాత్రి స్థానిక మైనారిటీ నాయకులతో సమావేశమయ్యారు. పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు విరమించి స్థానిక ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ ఇంటిలో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, శాంతి, సౌహార్దాలకు పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక మత పెద్దలు, నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై చర్చిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ముందుగా ముస్తాక్ అహ్మద్ ని పొదిలి పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఖాసిం, మైనార్టీ నాయకులు షేక్ అల్లా బకాష్, షేక్ జిలాని, ముల్లా ఖయ్యూమ్, షేక్ అహ్మద్లు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# హార్పిక్ తాగడంతో పగిలిన ప్రేగు ఎమర్జెన్సీ ఆపరేషన్ చేసి బ్రతికించిన కిమ్స్ వైద్యులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 03)

కందుకూరు కు చెందిన 21 సంవత్సరాల యువతి కుటుంబ కారణాలు వల్ల 1/2 లీటర్ హార్పిక్ త్రాగి తీవ్రమైన కడుపు నొప్పితో కందుకూరులోని ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లారు. అక్కడ డాక్టర్స్ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత లోపల ప్రేగు పగింలిందని వైద్యులు నిర్ధారించారు. సుమారు ఒక లీటర్ వరకు కడుపులో చీము, పసర ఉందని నిర్ధారించిన డాక్టర్ పెరుమాళ్ళ కార్తీక్ బాబు (గ్యాస్ట్రో సర్జన్), డాక్టర్ రామకృష్ణ (అనస్థీషియా) బృందం పేషెంట్ కు ఎమర్జెన్సీ ఆపరేషన్ నిర్వహించారు. ఈ హార్పిక్ వల్ల జీర్ణకోస మొత్తం కుళ్ళిపోయి ప్రేగు పగిలి సుమారు 1లీటర్ చీము, పసర కడుపులో పేరుకుపోయిందన్నారు. ఇందుకు గాను జీర్ణకొశం మొత్తం తొలగించ వలసి వచ్చిందని డాక్టర్ కార్తీక్ బాబు వెల్లడించారు. హార్పిక్ త్రాగడం వల్ల ప్రేగులో అలసర్స్ రావడం, తరుచుగా జరుగుతుందని కానీ ఇలా జీర్ణకోశ మొత్తం పగిలిపోవడం చాలా ఆరుదుగా జరుగుతుందని డాక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా మెడికల్ డైరెక్టర్ డాక్టర్ తూము శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ చేసిన బృందన్ని, ఐసీయూ బృందన్ని అభినందిస్తూ ఇటు వంటి క్లిష్ట పరిస్థితి మరియు ఆరుదైనా శస్త్ర చికిత్సచేసి రోగిని కాపాడినందుకు అయన వైద్య బృందనికి అభినందనలు తెలియచేసారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంకిరెడ్డి మాట్లాడుతూ ముందుగా డాక్టర్ కార్తీక్ బాబు పెరుమాళ్ళ వైద్య బృందన్ని అభినందిస్తూ ఇలాంటి వైద్య సేవలు అందించడంలో మా వైద్య బృందం ఎల్లప్పుడూ అత్యాధునికమైన వైద్య సేవలతో ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు.

# అమెరికా యుద్ధోన్మాద చర్యలను ప్రజలందరూ ఖండించాలి

## మోడీ పార్లమెంట్ ను సమావేశ పరచి భారత్ వైఖరిని స్పష్టం చేయాలి

## ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ వామపక్షాల ధర్నా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 03)




అణ్వాయుధాలు రసాయనాలు ఉన్నాయన్న నెపంతో ఆయిల్ సంపద ను కొల్లగొట్టేందుకు అమెరికా ఇజ్రాయిల్ తో కలసి ఇరాన్ పై యుద్ధం చేస్తూ ఇరాన్ అధ్యక్షులు ఖమేనితో పాటు కుటుంబ సభ్యులు సుమారు 700మంది పౌరులను పొట్టన పెట్టుకున్న ట్రంప్ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని వామపక్షాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎం ఎల్) సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ మాట్లాడుతూ అన్వాయుధాలు రసాయనాలు ఉన్నాయన్న నెపంతో ఇరాన్ ను అంతమొందిస్తానని, యుద్ధం నాలుగు వారాలు పట్టవచ్చు అని ప్రకటించిన తీరుపై ప్రపంచ దేశాలు వ్యతిరేకించిన మోడీ నోరు మెదపక పోవడం అత్యంత హెయమైన చర్యగా విమర్శించారు. మోడీ ఇజ్రాయిల్ పర్యటన పూర్తి అయిన మరునాడే యుద్ధం మొదలవడం అనుమానాలకు తావిస్తుందన్నారు. యుద్ధం జరుగుతుందని మోడీ కి ముందే తెలుసేమో అన్నారు. ఆత్మ రక్షణ కోసం అమెరికా యుద్ధ స్థావారాలపై ఇరాన్ చేస్తున్న దాడుల పట్ల మోడీ వ్యతిరేకంగా వ్యవహరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. యుద్ధం నిలువరించడానికి ప్రజలంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ ప్రపంచం పై ఆధిపత్యం కోసం, వెనుజుల, సౌదీ, ఇరాన్ లోని ఆయిల్ సంపదను కొల్లగొట్టేందుకు ట్రంప్ ఇరాన్ పై యుద్ధం తలపెట్టినట్లు దుయ్యబట్టారు. ఈ చర్యల కారణంగా ప్రపంచం మొత్తం అత్యంత ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. డాలర్ విలువ 40%శాతం దిగజారి ఆర్థిక సంక్షోభంలో చిక్కుకోవడంతో ఆర్థిక ఆధిపత్యం కోసం యుద్ధం సృష్టించినట్లు దుయ్యబట్టారు. వెనుజుల, క్యూబా, కొలంబియా, గ్రీన్లాండ్, మేక్సికో లను ఆక్రమించుకుంటానని ప్రకటించడం వెనుక యుద్ధోన్మాదచర్యలు కారణమన్నారు. సంక్షోభం వచ్చినపుడల్లా అమెరికా యుద్ధం సృష్టిస్తున్నట్లు ధ్వజమెత్తారు. ప్రధాని మోడీ పరోక్షంగా అమెరికా యుద్ధోన్మాద చర్యలను సమర్ధిస్తున్నట్లు ఆరోపించారు. సిపిఎం ఎల్ న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి సిహెచ్ సాగర్ మాట్లాడుతూ ట్రంప్ అధికారం చేపట్టిన అనంతరం అమెరికాలో ఆర్థిక సంక్షోభం తలెత్తడం, దానినుంచి బయట పడేందుకు పొరుగు దేశాలను ఆక్రమించుకోవడం, సంపద కొల్లగొట్టడం పరిపాటిగా మారిందన్నారు. వెనుజుల పై దాడి చేసి మధురో దంపతులను కిడ్నాప్ చేసి తన కుక్కను అధికారం లో పెట్టుకోవాలనే ప్రయత్నంను ప్రజలు తిప్పికొట్టారన్నారు. ట్రంప్ దుశ్చర్యలను ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. సిపిఐ, ఎంఎల్ జిల్లా నాయకులు ఎస్ లలిత కుమారి మాట్లాడుతూ అమెరికా ప్రపంచ ఆధిపత్యం కోసం సద్దాం హుస్సేన్ మొదలు, గాడాఫీ వంటి వారిని అతి పాశవికంగా చంపిన సామ్రాజ్య వాదాన్ని ప్రజలందరూ తిప్పి కొట్టాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, సిపిఎంఎల్ నాయకులు ఎంఎస్ సాయి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎం ఎల్), సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ప్రకాశం పోలీసులు

## రక్తదానం ప్రాణదానంతో సమానం

## ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 03)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు ఒంగోలు పోలీస్ కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు డీఎస్పీ మాట్లాడుతూ మహిళా దినోత్సవ వారోత్సవాల భాగంగా వారం రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తం కొరత లేకుండా ఉండేందుకు యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో, అలాగే మహిళలకు ప్రసవ సమయాల్లో రక్తం అత్యవసరంగా అవసరమవుతుందని, ఈ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిజిహెచ్ బ్లడ్ బ్యాంక్‌కు రక్తాన్ని అందజేస్తున్నామని వివరించారు. పోలీస్ శాఖ పిలుపు మేరకు క్విజ్ కాలేజ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రతి మహిళ తగినంత శ్రద్ధ వహించాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, క్రమ తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగ, మెడిటేషన్ వంటివి చేయాలని సూచించారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా సిఐ టి.విజయ్ కృష్ణ, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ యు.సుధాకర్, డాక్టర్ అశ్విని, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






# వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సూర్యనారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, గోపవరం, మార్చి 03)

లక్ష్మీపాలెం గ్రామంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణరెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు మంగళవాయిద్యాలు, సభ్యులు, పండితుల మంత్రోచ్చారణలతో ఘన స్వాగతం పలికారు. సూర్యనారాయణ రెడ్డి స్వామివారి దర్శనం చేసుకుని ఆలయ విశిష్టతను ప్రశంసించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా తయారుచేసిన స్వామివారి రథానికి రేకుల షెడ్డు నిర్మాణం అవసరమని కమిటీ సభ్యులు ప్రతిపాదించగా, తన సొంత ఖర్చులతో షెడ్డు నిర్మిస్తానని సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, యువ నాయకులు చెరుకూరి రవికుమార్, అరవ శ్రీనివాసులు రెడ్డి, మాజీ జెడ్పిటిసి బీరం జయరాంరెడ్డి, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, రైతు సంఘం ప్రతినిధులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com